

2 లో..

# వైభవంగా దుర్గామాత శోభాయాత్ర

జాతీయ తెలుగు దినపత్రిక

ప్రజాజ్యోతి

ప్రతి అక్షరం ప్రజల కోసం

నల్లగొండ

సూర్యాపేట - యాదాద్రి భువనగిరి






ఆదివారం 05 అక్టోబర్ 2025 పేజీలు : 14

## మండలానికి ముగ్గురు జడ్పిటిసి

# అభ్యర్థులు ఎవరు...?

- ఇక జడ్పిటిసి అభ్యర్థుల ఫైనల్ ఎంపిక టిపిసిసి చేతిలోకి
- జడ్పిటిసి అభ్యర్థులకు సీనియారిటీ, డబ్బు, పలుకుబడి ఉండాల్సిందే
- ప్రతి మండలం నుంచి ముగ్గురు పేర్లు పంపాలని ఎమ్మెల్యేలకు సీఎం ఆదేశం
- ఈనెల 5వ తేదీ వరకే అభ్యర్థుల పేర్లు టీపిసిసికి చేరాలి
- సిపిఐ పొత్తు కారణంగా మునుగోడులో అభ్యర్థుల ఎంపిక జటిలం

జడ్పిటిసి అభ్యర్థుల ఎంపిక బాధ్యతను ఇక టీపీసీసీ తీసుకుంటున్నట్లు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రకటించడంతో మండలాలలో జడ్పిటిసి అభ్యర్థుల గుండెల్లో రైళ్లు పరిగెడుతున్నట్టు తెలుస్తుంది. ఈనెల 5 వరకు ప్రతి మండలం నుంచి జడ్పిటిసి లుగా పోటీ చేయాల్సిన అభ్యర్థుల పేర్ల నుంచి గుణగణాలను, సీనియార్టీని, డబ్బు, పలుకుబడిని గుర్తించి ముగ్గురు చొప్పున పేర్లును టిపిసిసికి పంపించాలని సీఎం రేవంత్ రెడ్డి ఇటీవల డిసిసి అధ్యక్షులను, స్థానిక ఎమ్మెల్యేలను ఆదేశించిన సంగతి తెలిసిందే.



2 లో..





సంస్థాన్ నారాయణపురం, అక్టోబర్ 04, (ప్రజాజ్యోతి) :

## వడ్డేపల్లి వద్ద ఘోర రోడ్డు ప్రమాదం

**నాంపల్లి,అక్టోబర్,04(ప్రజా జ్యోతి):**

మండలంలోని వడ్డేపల్లి గ్రామంలో ఘోర రోడ్డు ప్రమాదం జరిగింది. స్థానికులు తెలిపిన వివరాల మేరకు మండలంలోని టీపీ గౌరారం చెందిన జిల్లా సాయిలు గౌరారం నుంచి నాంపల్లికి బైక్ పై వస్తుండగా వడ్డేపల్లిలో ఎదురెదురుగా వచ్చిన రెండు బైక్ లు డీ కొనడంతో సాయిలు అక్కడికక్కడే మృతి చెందారు. విషయం తెలుసుకున్న నాంపల్లి పోలీసులు వెంటనే సంఘటన స్థలానికి చేరుకొని వివరాలు సేకరించారు. పలువురికి తీవ్ర గాయాలయ్యాయి. నాంపల్లి ఎస్సై లింగారెడ్డి కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు. కుటుంబీకులు, బంధువులు కన్నీరు మున్నీరుగా విలపించారు.



## నాగార్జునసాగర్ ను సందర్శించిన

# సుప్రీంకోర్టు మాజీ చీఫ్ జస్టిస్

2 లో..



## ఘనంగా దుర్గా దేవి శోభాయాత్ర



**మఠంపల్లి అక్టోబర్ 4 ప్రజా జ్యోతి**

మఠంపల్లి మండలం యాతవాకిళ్ళ గ్రామంలో ఉత్తమ్ పద్మావతి యువసేన ఆధ్వర్యంలో 9రోజుల పాటు ఎంతో భక్తి శ్రద్ధలతో,అమ్మవారిని పూజించి, కుంకు మార్చన తో, భజన కార్యక్రమల తో,ప్రతి రోజు,అమ్మవారిని పూజించి శనివారం శోభాయాత్ర అత్యధిక భక్తుల నడుమ ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ గ్రామ అధ్యక్షుడు గడ్డం వీరయ్య,జక్కుల గురవయ్య, బైరి బాలు,కుక్కల నాగరాజు, కిసరి వెంకన్న,బండి వెంకట్ రెడ్డి,బుడగ కాశయ్య,చింతకాయల వెంకన్న ,గురవయ్య ,శ్రీను, పాల్గొన్నారు.

# వైభవంగా దుర్గామాత శోభాయాత్ర

**గంగపుత్ర యూత్ ఆధ్వర్యంలో నవరాత్రి ఉత్సవాలు**

**సాంస్కృతిక ఆటపాటలతో యువతి యువకులు**



**నాగార్జునసాగర్ అక్టోబర్ 4 (ప్రజా జ్యోతి)**

దేవీ శరన్నవరాత్రు ఉత్సవాల్లో భాగంగా పద కుండు రోజులు అత్యంత వైభవంగా పూజలందుకున్న దుర్గామాత అమ్మవారిని శనివారం శోభ యాత్ర ఘనంగా నిర్వహించారు .గంగపుత్ర దుర్గామాత ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో సంప్రదాయంగా దుర్గామాతని గంగా ఒడికి సాగనంపారు.ఇక వివరాల్లోకి వెళితే పైలన్ బ్యాంకు కాలనీ లో గంగపుత్రులు దుర్గామాత ఉత్సవాలు పద కుండు రోజుల పాటు అత్యంత వైభవంగా ఏర్పాటు చేశారు,శనివారం సాయంత్రం నుంచి పిల్లర్ మీదిగా గాంధీ బజార్ నుండి సాగర్ ప్రధాన రహదారి బైపాస్ మీదిగా ఈ శోభయాత్ర సాగింది ఈ శోభయాత్రలో ప్రత్యేకత సాంస్కృతి ఆట పాటలతో యువతీ యువకులు ఆటపాటలు కోలాటాలు,ఆకట్టుకున్నాయి. అంతకు ముందు అమ్మవారి చీరెలు, నక్లీసు,కనకమాల,ఇతర సామగ్రిని వేలం వేశారు.అమ్మవారి శోభాయాత్రలో దుర్గ మాత కమిటీ సభ్యులు మహిళలు స్థానికులు,పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# వ్యక్తి అదృశ్యం.. మిస్సింగ్ కేసు నమోదు

**చౌటుప్పల్, అక్టోబర్ 4 ( ప్రజా జ్యోతి )**

చౌటుప్పల్ మండలం దేవలమ్మ నాగారం గ్రామానికి చెందిన సూర్కంటి కిరణ్ రెడ్డి తండ్రి సత్తిరెడ్డి (32) అదృశ్యమయ్యారు. ఈ ఘటన శనివారం వెలుగులోకి వచ్చింది. చౌటుప్పల్ ఎస్ ఐ ఉపేందర్ రెడ్డి తెలిపిన వివరాల ప్రకారం... సూర్కంటి కిరణ్ రెడ్డి ఈ నెల 4 న తెల్లవారుజామున తన ద్విచక్ర వాహనం పై ఇంటి నుండి వెళ్ళిపోయాడు. కానీ ఇంటికి తిరిగి రాలేకపోవడంతో ఆయన కుటుంబ సభ్యులు చుట్టు పక్కలా గాలించిన ఆచూకీ తెలియ లేదు.దింతో



కుటుంబ సభ్యులు పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఈ మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై ఉపేందర్ రెడ్డి తెలిపారు.

# మండలానికి ముగ్గురు జడ్పిటిసి అభ్యర్థులు ఎవరు...?

## ఇక జడ్పిటిసి అభ్యర్థుల ఫైనల్ ఎంపిక టిపిసిసి చేతిలోకి

## జడ్పిటిసి అభ్యర్థులకు సీనియారిటీ, డబ్బు, పలుకుబడి ఉండాల్సిందే

## ప్రతి మండలం నుంచి ముగ్గురు పేర్లు పంపాలని ఎమ్మెల్యేలకు సీఎం ఆదేశం

## ఈనెల 5వ తేదీ వరకే అభ్యర్థుల పేర్లు టీపిసిసికి చేరాలి

## సిపిఐ పొత్తు కారణంగా మునుగోడులో అభ్యర్థుల ఎంపిక జటిలం

**సంస్థాన్ నారాయణపురం, అక్టోబర్ 04, (ప్రజాజ్యోతి) :**

జడ్పిటిసి అభ్యర్థుల ఎంపిక బాధ్యతను ఇక టీపీసీసీ తీసుకుంటున్నట్లు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రకటించడంతో మండలాలలో జడ్పిటిసి అభ్యర్థుల గుండెల్లో రైళ్లు పరిగెడుతున్నట్టు తెలుస్తుంది. ఈనెల 5 వరకు ప్రతి మండలం నుంచి జడ్పిటిసి లుగా పోటీ చేయాల్సిన అభ్యర్థుల పేర్ల నుంచి గుణగణాలను, సీనియార్టీని, డబ్బు, పలుకుబడిని గుర్తించి ముగ్గురు చొప్పున పేర్లను టిపిసిసికి పంపించాలని సీఎం రేవంత్ రెడ్డి ఇటీవల డిసిసి అధ్యక్షులను, స్థానిక ఎమ్మెల్యేలను ఆదేశించిన సంగతి తెలిసిందే. దీనితో జడ్పిటిసి లుగా పోటీ చేసే అభ్యర్థులంతా ఎమ్మెల్యేగా చుట్టూ ప్రదక్షిణలు చేస్తున్నట్లుగా తెలుస్తుంది. జడ్పిటిసిలుగా గెలిచిన అభ్యర్థులనే జిల్లా పరిషత్ చైర్మన్లుగా కాంగ్రెస్ పార్టీ నిర్ణయించి నియమించాల్సి ఉంటుంది. జిల్లా పరిషత్ చైర్మన్లు రాష్ట్రస్థాయిలో ప్రభుత్వానికి గుర్తింపు తేవాల్సిన అవసరం ఉంటుంది. అందుకే ఈ వ్యవహారాన్ని ఆషామాషీగా కాకుండా రాష్ట్రస్థాయిలో టీపీసీసీ ఆధ్వర్యంలో పేర్లను నిర్ణయించి పోటీకి దించాలని ప్రభుత్వం యోచిస్తున్నది. అందుకే ఎవరికి పడితే వారికి టికెట్లు ఇవ్వకుండా పకడ్బందీగా ప్రభుత్వం చర్యలు తీసుకుంటున్నట్లుగా తెలుస్తుంది. జడ్పీ చైర్మన్ ల ఎంపికను ప్రభుత్వం, కాంగ్రెస్ పార్టీ సీరియస్ గా తీసుకుంటున్నందుకే ప్రతి మండలం నుంచి రిజర్వేషన్ల ఆధారంగా పోటీ చేసే ముగ్గురి పేర్లను టిపిసిసికి పంపించాలని సూచించింది. ఇందులో కాంగ్రెస్ పార్టీలో పని చేసిన సీనియార్టీ, డబ్బు ఖర్చు పెట్టి ఆర్థిక స్తోమత, ప్రజలలో ఉన్న పలుకుబడి, అభ్యర్థి గుణగణాలను పూర్తిగా పరిశీలన వేసుకొని ముగ్గురి చొప్పున పేర్లను రాష్ట్ర కాంగ్రెస్ కమిటీకి పంపించాలని ప్రభుత్వం నిర్ణయించింది. ఈనెల 5వ తారీఖు వరకే ఈ పేర్లను పంపించాలని ముఖ్యమంత్రి తెలపడంతో మండలాలలో కాంగ్రెస్ పార్టీ నాయకుల మధ్య తీవ్రమైన పోటీ నెలకొన్నట్లుగా తెలుస్తుంది. ఇప్పటికే ప్రతి మండలం నుంచి పది మంది వరకు అభ్యర్థులు పోటీలో ఉన్నట్లుగా ప్రచారం జరుగుతున్నది. వీరి నుంచి స్థానిక ఎమ్మెల్యేలు ముగ్గురు చొప్పున పేర్లను సేకరించాల్సి రావడంతో జడ్పిటిసి అభ్యర్థులంతా ఎమ్మెల్యేల ఇళ్ల చుట్టూ ప్రదక్షణలు చేస్తున్నట్టుగా ప్రచారం జరుగుతున్నది.

### మునుగోడు నియోజకవర్గం లో అభ్యర్థుల ఎంపిక జటిలం

రాష్ట్రస్థాయిలో కాంగ్రెస్, సిపిఐ పార్టీలు ఎన్నికల పొత్తులు పెట్టుకొని ముందుకు సాగుతున్న విషయం తెలిసిందే. అందులో భాగంగా మునుగోడు నియోజకవర్గం లో సిపిఐ పార్టీకి కొంత పట్టు ఉన్నందున ఇక్కడ ఎక్కువ సీట్లను సిపిఐ పార్టీ కోరనున్నట్లుగా తెలుస్తుంది. మునుగోడు నియోజకవర్గం లో సిపిఐ పార్టీ కొన్ని జడ్పీటీసీ, ఎంపీపీ, ఎంపీటీసీ, సర్పంచ్ పదవులను ఎన్నికల పొత్తులో భాగంగా ఎక్కువ సంఖ్యలో ఆశిస్తుండడంతో మునుగోడు నియోజకవర్గంలో కాంగ్రెస్ అభ్యర్థుల ఎంపిక మరింత జటిలంగా మారనున్నట్లుగా తెలుస్తుంది. ఏ మండలం నుంచి సిపిఐ పార్టీ జెడ్పిటిసి, ఎంపీపీ పదవులను ఆశిస్తున్నదో ఇంకా పూర్తిస్థాయిలో స్పష్టం కాలేదు. ఈ సమయంలో కాంగ్రెస్ పార్టీ తన అభ్యర్థులను ముందుగానే నిర్ణయించినా పొత్తులో భాగంగా కొన్ని జడ్పిటిసి, ఎంపీపీ పదవులను కాంగ్రెస్ అభ్యర్థులు వదులుకోవాల్సి ఉంటుంది. అప్పుడు పేర్లు పరిశీలనలో ఉన్న అభ్యర్థులు పోటీ నుంచి తప్పుకుంటారా లేక ఇతర పార్టీల నుంచి కానీ, ఇండిపెండెంట్ లుగా కానీ పోటీ చేస్తారా అనే విషయం ప్రశ్నలు గానే మిగిలి ఉంటున్నాయి. డబ్బు పలుకుబడి ఉన్న వ్యక్తులు తాము ఆశించిన పదవి రాకుంటే ఇతర పార్టీల నుంచి టికెట్లు పొంది పోటీలో ఉండే అవకాశం ఉన్నట్లుగా ప్రజలలో ప్రచారం జరుగుతున్నది.

# నాగార్జునసాగర్ ను సందర్శించిన సుప్రీంకోర్టు మాజీ చీఫ్ జస్టిస్

**నాగార్జునసాగర్ అక్టోబర్ 4 (ప్రజా జ్యోతి)**

సాగర్ ను సుప్రీంకోర్టు మాజీ ప్రధాన న్యాయమూర్తి నూతలపాటి వెంకట రమణ శనివారం సందర్శించారు.ఇటీవల కాలంలో తిరుమల తిరుపతి దేవస్థానం జాయింట్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ సిహెచ్ వెంకయ్య చౌదరి తండ్రి చలమయ్య కాలం చేయడంతో శనివారం ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం బెల్లంకొండ పాలెంలో దశదిన కార్యక్రమం నిర్వహించగా ఆ కార్యక్రమానికి హాజరైనారు.ఈ సందర్భంగా సుప్రీంకోర్టు మాజీ ప్రధాన న్యాయమూర్తి ఎన్ వెంకటరమణ శుక్రవారం రాత్రి నాగార్జునసాగర్ లోని విజయ విహార్ టూరిజం అతిథిగృహానికి చేరుకోగా నిడమనూరు కోర్టు న్యాయమూర్తి స్వప్న ఆయనకు ఘనంగా స్వాగతం పలికారు. సుప్రీంకోర్టు మాజీ ప్రధాన న్యాయమూర్తి ఎన్.వెంకటరమణ తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి కార్యాలయ ముఖ్య సలహాదారులు శ్రీనివాస రాజులతో కలిసి నాగార్జునసాగర్ లోని ప్రధాన జల విద్యుత్ ఉత్పత్తి కేంద్రాన్ని,నాగార్జునసాగర్ ప్రధాన డ్యామ్ ను సందర్శించారు.వీరికి స్థానిక టూరిజం గైడ్ సత్యనారాయణ నాగార్జునసాగర్ డ్యామ్ వివరాలను, నాగర్జున కొండ చారిత్రక విశేషాలను వివరించారు.వీరితో పాటు తిరుమలగిరి సాగర్ తాసిల్దార్ అనిల్ కుమార్,సాగర్ ఎస్ ఐ ముత్తయ్య,నాగార్జునసాగర్ డ్యాం అసిస్టెంట్ ఇంజనీర్ కృష్ణయ్య,సాగర్ డ్యాం భద్రత అధికారి శ్రీనివాసరావు,రెవెన్యూ ప్రోటోకాల్ ఆఫీసర్ దండా శ్రీనివాస్ రెడ్డి, జెన్కో అధికారులు తదితరులు ఉన్నారు



## నార్కట్ పల్లిలో విషాదం



నార్కట్ పల్లి, సెప్టెంబర్ 4 ( ప్రజా జ్యోతి ):

నల్లగొండ జిల్లా నార్కట్ పల్లి మండలం జువ్వి గూడెం గ్రామంలో శనివారం విషాదం చోటుచేసుకుంది. స్థానికులు తెలిపిన వివరాలు ప్రకారం వెంకటేశ్వర్ల బావి కాలనీ సమీపంలోని ఓ గెస్ట్ హౌస్ లో ఉన్న పాత బావిని గతంలో స్విమ్మింగ్ పూల్ గా మార్చారు. అయితే కామినేని విద్యాపీఠ్ స్కూల్ కు చెందిన 13 మంది విద్యార్థులు ఆ స్విమ్మింగ్ పూల్ కు ఈతకు వెళ్లారు. ఈత రాక ఇద్దరు చిన్న పిల్లలు గల్లంతగా అవ్వడంతో వారి కోసం పోలీసులు గాలిస్తున్నారు. దీంతో పోలీసులు అప్రమత్తమై పోలీసు బలగాలతో మోహరించి గజ ఈతగాలతో వెతకంగా, నార్కట్పల్లి పట్టణానికి చెందిన నల్లగొండ రిషిక్ 17 సంవత్సరాలు, చౌటుప్పల్ గ్రామానికి చెందిన పోలోజు హర్షవర్ధన్ 17 గా మృతి చెందినట్లు పోలీసులు తెలిపారు. అనంతరం వారి మృతదేహాలను పోస్టుమార్టం నల్లగొండ ఏరియా ఆసుపత్రికి తరలించారు. ఈ ఘటనపై పోలీసులు దర్యాప్తు లు ప్రారంభించామని వారు మీడియాకు తెలిపారు.

## కరెంట్ మోటార్ దొంగలు అరెస్టు

హుజూర్ నగర్, అక్టోబర్ 4 (ప్రజా జ్యోతి):

వ్యవసాయ భావి వద్ద కరెంటు మోటర్ దొంగతనం చేసిన వ్యక్తులను అరెస్టు చేసి రిమాండ్ కు తరలించినట్లు హుజూర్ నగర్ సీఐ చరమంద రాజు, ఎస్సై మోహన్ బాబు లు తెలిపారు. శనివారం సీఐ మాట్లాడుతూ హుజూర్ నగర్ కు చెందిన చలువాది నర్సింహారావు తనకున్న రెండు ఎకరాల వ్యవసాయ భూమిలో గల 5 హెచ్ పి కరెంట్ మోటార్ పోయినదని ఇచ్చిన ఫిర్యాదు మేరకు శనివారం హుజూర్ నగర్ ఎస్సై మోహన్ బాబు తన సిబ్బంది వాహనాలు తనిఖీ నిర్వహిస్తుండగా ఇద్దరు వ్యక్తులు మారుతి సుజికి వ్యాను నెంబర్ టిఎస్ 05 ఈవి 8330 గల వాహనంలో పోలీసు వారిని చూసి పారిపోవుటకు ప్రయత్నించగా అనుమానితులను పోలీస్ వారు పట్టుబడి చేసి విచారించగా సంగిశెట్టి నరేష్ ,నాగ చారి ఇరువురు మోటార్ దొంగతనం చేసినట్లు అంగీకరించడంతో కేసు నమోదు చేసి కోర్టుకి రిమాండ్ చేసినట్టు తెలిపారు. దొంగతనం కు




ఉపయోగించిన సుజుకి వ్యాన్ ను స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు.నేరస్తులను పట్టుబడి చేసిన ఎస్సై మోహన్ బాబుని, సిబ్బందిని, సీఐ జి. చరమంద రాజు అభినందించారు.

# రిజర్వేషన్లతో డీలాపడ్డా ఆశావహులు?.

**రెండు ఏండ్లుగా ఆశావహుల ఎదురుచూపు**

**రిజర్వేషన్లతో ఆశావహుల నిస్సయత?**

**రిజర్వేషన్ల అనుకూలంతో పలువురు ఆశావహుల నూతనోత్సాహం**

**కోర్టు తీర్పుపై ఆశావాహుల్లో సర్వత్రా ఉత్కంఠ**

భూదాన్ పోచంపల్లి, అక్టోబర్ 4 (ప్రజాజ్యోతి)

స్థానిక సంస్థల ఎన్నికల కోసం ఇటీవల ఖరారైన రిజర్వేషన్లతో కమిషన్ నోటిఫికేషన్ విడుదల చేసింది. రెండు విడుతల్లో ఎంపీటీసీ, జడ్పీటీసీ ఎన్నికలు, మూడు విడుతల్లో సర్పంచ్ ఎన్నికల నిర్వహణకు షెడ్యూల్ విడుదల చేసింది. దీంతో 8న కోర్టు ఏం తీర్పు ఇస్తుంది. మొన్న చేసిన రిజర్వేషన్లు ఉంటాయా, మారుతాయా అన్న ఆందోళన నెలకొన్నది.

బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పిస్తూ ప్ర స్తుతం రాష్ట్ర ప్రభుత్వం విడుదల చేసిన జీవోతో ఎస్సీ, ఎస్టీలకు ఇప్పటికే ఉన్న 27 శాతం కలిపితే రిజర్వేషన్లు 69 శాతం దాటిపోతున్నాయి. రాజ్యాంగం ప్రకారం రిజర్వేషన్లు 50 శాతం మించకూడదు. ప్రస్తుత పరిస్థితుల్లో పెంచిన రిజర్వేషన్లకు కోర్టు బ్రేకులు వేసే అవకాశాలే ఎక్కువగా ఉన్నాయి. కోర్టు తీర్పును మరో తేదీకి వాయిదా వేస్తే తుది తీర్పు వచ్చే దాకా ప్రభుత్వం ఎదురుచూడక తప్పదు. ఒకవేళ కోర్టులో కేసు పెండింగ్ ఉండగానే ఎన్నికలకు వెళ్తే ఆ ఎన్నికలను సైతం కోర్టు రద్దు చేయొచ్చు. అంత దూరం తీసుకురావడం కంటే తుది తీర్పు వెలువడే వరకూ వేచి చూడడం మంచిదనే అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి. రిజర్వేషన్ల పెంపు సాంకేతికంగా సాధ్యం కాదని నిపుణులు సైతం చెబుతున్నారు. దీంతో ఇటీవల ఖరారైన రిజర్వేషన్లు మారడం తప్పనిసరిగా కనిపిస్తున్నది. అదే జరిగితే అనుకూలంగా రిజర్వేషన్లు వచ్చాయంటూ సంబురపడుతున్న ఆశావహుల ఆశలు



ఆశావహులు డిలాపడ్డరు. మొన్నటివరకు అంతా మనమే చూసుకుంటాం మీకు మేము అండగా ఉంటామని ప్రజలను కలిసిన నేతలు రిజర్వేషన్లు వెలువడటంతో దిక్కుతోచని స్థితిలో ఉన్నారు. ఎన్నికలు ఎప్పుడు వచ్చినా విజయం మనదే అని అనుకున్న నేతలు కూడా ఆలోచనలలో పడ్డారు. గత రెండు ఏండ్లుగా ప్రజలకు అందుబాటులో ఉండి వారి యోగ క్షేమలు తెలుసుకొంటూ గ్రామలో సేవ చేసిన నాయకులు చాలా మందే ఉన్నారు. ఇటీవల రాష్ట్ర ప్రభుత్వం జడ్పీటీసీ, ఎంపిటీసీ, సర్పంచ్, వార్డు మెంబర్ స్థానాల్లో 42 శాతం బీసీలకు కేటాయిస్తూ జీవో జారీ చేయడం దీన్ని సవాల్ చేస్తూ పలువురు కోర్టును ఆశ్రయించడంపై ఉత్కంఠ నెలకొన్నది. బీసీ రిజర్వేషన్ల పెంపుపై అసెంబ్లీ చేసిన తీర్మానం గవర్నర్ దగ్గరే పెండింగ్‌లో ఉండగా, ఇప్పటి వరకూ ఎలాంటి నిర్ణయం తీసుకోలేదు. ఈ లోపు ప్రభుత్వమే జీవో ఇవ్వాల్సిన అవసరం ఏమిటని కోర్టు ప్రశ్నించింది. ఎన్నికలకు పది రోజులు ఆగాలని ఆదేశించింది. ఈ అంశంపై తదుపరి విచారణను ఈ నెల 8వ తేదీకి వాయిదా వేసింది. దీంతో రిజర్వేషన్ల అమలుపై నీలినీడలు కమ్ముకున్నాయి. కోర్టు విచారణ అనంతరం ఎన్నికలపై ప్రభుత్వం ముందుకెళ్తుందని అంతా భావించారు. కానీ, కోర్టులో కేసు ఉండగానే రాష్ట్ర ఎన్నికల అడియాసలు కానున్నాయి. ఎన్నికల సంఘం నోటిఫికేషన్ నేపథ్యంలో గ్రామాలు, మండల స్థాయిలో రాజకీయాలు ఒక్కసారిగా వేడెక్కాయి. కొత్తగా ఖరారైన రిజర్వేషన్లను అనుసరించి ఆశావాహులు చాలా మంది అధికార, ప్రతిపక్ష పార్టీల నుంచి తామే అభ్యర్థులమనే ప్రచారం చేసుకుంటున్నారు. సర్పంచ్ ఎవరు, ఎంపీటీసీ ఎవరు, జడ్పీటీసీ ఎవరు అంటూ జనాల్లో చర్చ మొదలైంది. ఎవరెవరు బరిలో ఉంటున్నారు. ఎవరు గెలిచే అవకాశాలున్నాయి. అన్న అంశాలపై జోరుగా చర్చ నడుస్తున్నది. రిజర్వేషన్లు ఖరారవడంతో ప్రతి స్థానానికి ఒక్కో పార్టీ నుంచి నలుగురైదుగురి పేర్లు వినిపిస్తున్నాయి. ఎవరికి వారు పార్టీల మద్దతు కూడగట్టుకునే ప్రయత్నాలు చేస్తున్నారు. రిజర్వేషన్లు ఉంటాయా ఉండవా అన్న దానిపై స్పష్టత లేకపోవడం ఆశావాహులకు ఇబ్బందిగా మారింది. ఓ వైపు తాము బరిలో ఉంటామనే సంకేతాలు ఇస్తూనే ఖర్చుల విషయంలో చాలా మంది ఆచీతూచి అడుగులు వేస్తున్నారు. దీంతో ఈ నెల 8వ తేదీన కోర్టు ఏం చెబుతుంది అన్నది కీలకంగా మారింది. కోర్టు బీసీ రిజర్వేషన్లపై అనుకూలంగా స్పందించాలని కొందరు, పాత రిజర్వేషన్లకే కొనసాగించేలా తీర్పు ఇవ్వాలని మరికొందరు కోరుకుంటున్నారు. దీంతో కోర్టు ఏం చెబుతుందో అన్న ఆసక్తి ఆశావాహుల్లో ఎక్కువైపోయింది.

# తమ సొంత ప్రయోజనాల కోసం కాకుండా ప్రజల కొరకు పని చేసే పార్టీ సిపిఐ పార్టీ

## స్థానిక సంస్థల ఎన్నికలలో సిపిఐ అభ్యర్థులను గెలిపించండి

## స్థానిక సంస్థల ఎన్నికలకు సిద్ధం కావాలని కార్యకర్తలకు పిలుపు

## సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యుడు పోకల వెంకటేశ్వర్లు



**గరిడేపల్లి,అక్టోబర్ 04(ప్రజా జ్యోతి):**

తమ సొంత ప్రయోజనాలకు కాకుండా ప్రజల కొరకు పని చేసే పార్టీ సిపిఐ పార్టీ అని సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యుడు పోకల వెంకటేశ్వర్లు పార్టీ కార్యకర్తలను కోరారు. శనివారం సూర్యాపేట జిల్లా గరిడేపల్లి మండల పరిధిలోని రంగాపురం గ్రామంలో జరిగిన సిపిఐ కార్యకర్తల సమావేశానికి ముఖ్య అతిధిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్థానిక సంస్థల ఎన్నికల్లో అవకాశవాదులను, అవినీతిపరులను ఓడించాలనీ, అదే విధంగా నిరంతరం ప్రజలకు అందుబాటులో ఉండి ప్రజా సమస్యల పరిష్కారం కోసం పని చేసే సిపిఐ పార్టీ అభ్యర్థులను గెలిపించాలని ప్రజలను కోరారు. సిపిఐ అభ్యర్థులు అయితే గ్రామాలను మరింత అభివృద్ధి చేసికోవచ్చునని సంపాదన కాకుండా ప్రజల కొరకు పని చేస్తారని ఆయన అన్నారు. ఇతర పార్టీల వారు అయితే ఎన్నికల్లో ఓడినా,పదవీ కాలం పూర్తి అయిన తర్వాత మళ్ళీ ప్రజలకు కనపడరని,అందుకే ప్రజల మధ్యన ఉండి ప్రజల కోసం పనిచేసే సిపిఐ అభ్యర్థులను గెలిపించుకోవాలని అన్నారు. ఈ సమావేశంలో సిపిఐ మండల కార్యదర్శి కడియాల అప్పయ్య,పోటు కృష్ణబాబు,పోటు చింటూ,సిపిఐ గ్రామ కార్యదర్శి తిరగమళ్ళ కిరణ్,సిల్వ,అనిల్, పగడాల శ్రీను,శౌరి,తదితరులు పాల్గొన్నారు.

# గుర్తుతెలియని మృతదేహం లభ్యం


**నాగార్జునసాగర్ అక్టోబర్ 4 (ప్రజా జ్యోతి)**



నాగార్జునసాగర్ లో గుర్తు తెలియని మృతదేహం లభ్యమైనట్లు నాగార్జునసాగర్ పట్టణ ఎస్ఐ ముత్తయ్య తెలిపారు,శనివారం స్థానిక ఎస్ఐ తెలిపిన వివరాల ప్రకారం నాగార్జునసాగర్ పైలన్ కాలనీ ఆంజనేయస్వామి పుష్కర ఘాట్ దిగువ భాగంలో సుమారు యాభై మీటర్ల దూరంలో గుర్తుతెలియని మృతదేహం కృష్ణా నది ఒడ్డున,మృతదేహం గుర్తించినట్లు తెలిపారు,మృతదేహం పురుషుడు గ గుర్తింపు ఆయన వయసు సుమారు 30 సంవత్సరాలు ఉంటుంది,మృగదేహం రంగు చామనఛాయ కలర్ ఆయన వేసుకున్న దుస్తులు నలుపు రంగు షార్ట్ ఉంది మృతదేహం పూర్తిగా కుళ్ళిపోయి దుర్వాసన వస్తుంది,మరణించిసుమారు వారం రోజులు అవుతుందని పోలీస్ నిర్ధారించారు.

# నిరుపేద కుటుంబానికి అండగా అంబేద్కర్ యూత్

**మఠంపల్లి అక్టోబర్ 4 ప్రజా జ్యోతి**



మఠంపల్లి మండలం వరదపురం గ్రామానికి చెందిన చింతలచెరువు వెంకటయ్య గ్రామపంచాయతీలో బిల్లు కలెక్టర్ గా విధులు నిర్వహిస్తున్నారు. ఇటీవల కాలంలో విధి నిర్వహణలో భాగంగా గ్రామంలో రోడ్డు మార్గం ద్వారా వస్తున్నప్పుడు మార్గం మధ్యలో బైక్ స్కిడ్ అయి పడిపోయినాడు దీంతో కాలు గాయం తగిలింది. నిరుపేద కుటుంబమైన వెంకటయ్యకు అంబేద్కర్ యూత్ సభ్యులు కుటుంబాన్ని పరామర్శించి యూత్ ఆధ్వర్యంలో 25 కేజీల బియ్యం,కూరగాయలు, నిత్యవసర సరుకులు అందజేశారు. ఈ సందర్భంగా అంబేద్కర్ యూత్ సభ్యులు నందిపాటి సోమయ్య మాట్లాడుతూ నిరుపేద కుటుంబాలకు అంబేద్కర్ యూత్ ద్వారా ఎన్నో సేవా కార్యక్రమాలు చేస్తున్నామని, రాబోయే రోజులలో అంబేద్కర్ యూత్ ద్వారా బాధిత కుటుంబాలకు అండగా ఉంటామని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో అంబేద్కర్ యూత్ సభ్యులు నందిపాటి సోమయ్య,తక్కెళ్ళ కోటేష్,రెడపంగు సురేష్, అమరారపు సత్యం,అమరారపు కిషోర్,అమరారపు బాబు,పల్లె యశ్వంత్,రెడపంగు కోటేష్,దైద సాయి కుమార్,మల్లారపు మధు,బచ్చలకూరి రవి,గుడు గుంట్ల వంశీ,నందిపాటి మార్కు,అమరావతి పున్నయ్య,అమరారపు గోపి, నందిపాటి సతీష్,పల్లె మహేష్,రెడపంగు లెనిన్,పల్లె జయంత్,పల్లె నవీన్,అమరారపు రాజేష్, అమరారపు పౌలు,సిసింద్రీ తదితరులు పాల్గొన్నారు.

# గుండెపోటుతో 25 ఏళ్ల యువకుడు మృతి

**కొండమల్లేపల్లి,అక్టోబర్ 4,( ప్రజా జ్యోతి)బీ**

కొండమల్లేపల్లి మండలం చిన్న అడిసర్లపల్లి గ్రామానికి చెందిన రవి తండ్రి లక్ష్మయ్య వయస్సు 25 సంవత్సరాలు వృత్తి ప్రైవేటు ఉద్యోగం రవికి వివాహమై తన భార్య పండుగ సందర్భంగా బంధువుల ఇంటికి వెళ్ళింది. రవి ఇంటికాడ ఒక్కడే ఉండడంతో సాయంత్రం తన ఇంటి పై పడుకున్నాడు. మరుసటి రోజు బంధువుల ఇంటి నుంచి వచ్చిన భార్య ఇంటి పైన పడుకున్న రవిని లేపగా రవిలో ఏలాంటి చలనం లేకపోవడంతో అక్కడే బోరున విలిపించిది. అది గమనించిన చుట్టుపక్కల గ్రామస్తులు వెంటనే అక్కడికి చేరుకొని రవిని



హాస్పటల్ కు తరలించగా అప్పటికే మృతి చెందారని డాక్టర్లు నిర్ధారించారు. ఇట్టి విషయాన్ని రవి అక్క అయినా దేవరబోయిన అనిత పోలీసులకు దరఖాస్తు ఇవ్వగా కొండమల్లేపల్లి ఎస్సై అజ్మీరా రమేష్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

# స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ గెలుపు ఖాయం

## మాజీ ఎంపీపీ చుండూరు వెంకటేశ్వరరావు

**అనంతగిరి ,అక్టోబర్ 04, ప్రజాజ్యోతి:**



స్థానిక సంస్థల ఎన్నికల్లో కోదాడ ఎమ్మెల్యే ఉత్తమ్ పద్మావతి రెడ్డి నేతృత్వంలో కాంగ్రెస్ పార్టీ గెలుపు ఖాయమని మాజీ ఎంపీపీ చుండూరు వెంకటేశ్వరరావు ఓ ప్రకటన ద్వారా అన్నారు. గత బిఆర్ఎస్ పాలనలో అవినీతి మయంగా మారిన నియోజకవర్గాన్ని ఎమ్మెల్యే ఉత్తమ్ పద్మావతి రెడ్డి పాలనలో అవినీతి రహితంగా అభివృద్ధి వైపు అడుగులు వేస్తుందని అన్నారు. సస్యశ్యామలంగా అసెంబ్లీ ఎన్నికల సమయంలో కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన వాగ్దానాలను కాంగ్రెస్ ప్రభుత్వం ఒక్కొక్కటిగా అమలు చేస్తున్నారన్నారు. ఓట్ల కోసం గ్రామాల్లోకి వచ్చే బి ఆర్ ఎస్, బీజేపీ నేతలను నిలదీయాలని ఆయన అన్నారు. గడిచిన 21 నెలల కాలంలో కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకు అనేక సంక్షేమ పథకాలు అందించిందని ఆయన గుర్తు చేశారు. ఆర్టీసీ బస్సులో మహిళ ఉచిత బస్సు ప్రయాణం,ఆరోగ్యశ్రీ పథకం కింద రూ. 10 లక్షల వరకు ఉచిత వైద్యం వంటి పథకాలు ప్రజలకు ఎంతో మేలు చేస్తున్నాయని,ఇందిరమ్మ ఇండ్లు,రేషన్ కార్డులు,200 యూనిట్ల ఉచిత విద్యుత్,బీటీ రోడ్లు,సీసీ రోడ్లు,మౌలిక వసతులు ఇలా గ్రామాలన్నింటికీ చేరాయని వివరించారు. ఈ పథకాలు అభ్యర్థుల విజయానికి ప్రధాన బలం అవుతాయని అన్నారు.

# జపాన్ తొలి మహిళా ప్రధానిగా తకైచి

## ఆమె ఎన్నికల లాంఛనమే అంటున్న పరిశీలకులు

**న్యూఢిల్లీ**

జపాన్‌కు తొలి మహిళా ప్రధానిగా తకైచి అరుదైన ఘనత సాధించనున్నారు. తాజా రాజకీయ పరిస్తితుల్లో ఆమె ఎన్నిక లాంఛనమే కానుంది. పార్టీలో అంతర్గత విభేదాల నేపథ్యంలో జపాన్ ప్రధానిగా ఉన్న షిగెరు ఇషిబా ఇటీవల తన పదవికి రాజీనామా చేసిన సంగతి తెలిసిందే. ఈక్రమంలో అధికార లిబరల్ డెమోక్రటిక్ పార్టీ అధ్యక్షురాలిగా సనై తకైచి ఎన్నికయ్యారు. ఈక్రమంలో తదుపరి ప్రధానిగా తకైచి బాధ్యతలు తీసుకునేందుకు మార్గం సుగమమైంది. దీంతో జపాన్‌కు తొలి మహిళా ప్రధానిగా తకైచి అరుదైన ఘనత సాధించనున్నారు. ఇటీవల దేశంలో జరిగిన ఎన్నికల్లో పార్లమెంటు ఎగువ సభలో అధికార పార్టీ మెజార్టీని సాధించలేకపోయింది. దీనికి ముందు దిగువ సభలో కూడా మెజార్టీ కోల్పోయింది. దీంతో ఇషిబాపై ఒత్తిడి పెరగ్గా.. ఆయన తన పదవికి రాజీనామా చేశారు. ఈక్రమంలోనే శనివారం పార్టీలో ఎన్నికలు జరగ్గా.. మాజీ ప్రధాని కుమారుడు షింజిరో కోయిజుమితో పాటు మరో ముగ్గురు అభ్యర్థులను ఓడించి తకైచి విజయం సాధించారు. ఇక, దేశ తదుపరి ప్రధానిని ఎన్నుకునేందుకు జపాన్ పార్లమెంటు అక్టోబరు 15న ఓటింగ్ నిర్వహించనున్నట్లు ప్రముఖ వార్తా సంస్థ తెలిపింది. తాజాగా మాజీ ప్రధాని కుమారుడు షింజిరో కోయిజుమిని ఆమె ఓడించారు. 64 ఏళ్ల తకైచి 1993లో పార్లమెంటుకు ఎన్నికయ్యారు. ఎల్‌డీపీలో ఆర్థిక భద్రత, అంతర్గత వ్యవహారాలు, లింగ సమానత్వ మంత్రితో సహా పలు కీలక పదవుల్లో పనిచేశారు. ఈ గెలుపు తనకు సంతోషం ఇవ్వడం కంటే.. బాధ్యతను పెంచిందని ఈసందర్భంగా తకైచి పార్టీ సభ్యులతో పేర్కొన్నారు.

# దగ్గు సిరప్‌ల దారుణం

## కేసన్స్ ఔషధాలపై నిషేధం

## దర్యాప్తునకు ఆదేశించిన రాజస్థాన్ ప్రభుత్వం

**జైపూర్,**

కలుషితమైన దగ్గు సిరప్‌ల వల్ల మధ్యప్రదేశ్‌లో 9 మంది, రాజస్థాన్‌లో ఇద్దరు చిన్నారులు మృతి చెందారు. దీంతో దేశవ్యాప్తంగా దగ్గుమందులపై ఆందోళన మొదలయ్యింది. అయితే తమ మందుల్లో విషకారకాలు లేవని సదరు ఫర్మా సంస్థ ప్రకటించింది. ఈ నేపథ్యంలో రాజస్థాన్ ప్రభుత్వం నాణ్యతా ప్రమాణాలు పాటించని మందుల కంపెనీపై చర్యలు తీసుకుంది. జైపూర్‌కి చెందిన కేసన్స్ ఫార్మా కంపెనీ తయారు చేసిన మందుల పంపిణీని ప్రభుత్వం నిలిపివేసినట్లు అధికారులు తెలిపారు. ఈ ఘటనపై రాజస్థాన్ ముఖ్యమంత్రి భజన్‌లాల్ శర్మ స్పందించారు. చిన్నారుల మృతుల ఘటనపై సమగ్ర దర్యాప్తు చేయాలని, తదనుగుణంగా వారిపై కఠినమైన చర్యల్ని తీసుకోవాలని సిఎం అధికారులను ఆదేశించారు. ఈ సమస్యపై విచారణకు ఆయన నిపుణుల కమిటీని కూడా ఏర్పాటు చేయనున్నారు. ఈ ఘటనపై ఆ రాష్ట్ర వైద్యఆరోగ్యశాఖా మంత్రి గజేంద్ర సింగ్ కూడా విచారణకు ఆదేశించారు. ఈ కేసన్స్ ఫార్మా కంపెనీ తయారు చేసే 19 మందుల సరఫరాను తదుపరి ఆదేశాలు వచ్చేవరకు వైద్య-ఆరోగ్య శాఖ నిలిపివేసిందని అధికారులు తెలిపారు. దీంతోపాటు డెక్ట్స్రోమెథోర్ఫాన్ కలిగిన అన్ని ఇతర దగ్గు సిరప్‌ల పంపిణీని కూడా వైద్య ఆరోగ్యశాఖ అధికారులు నిలిపివేశారు. అక్రమ పద్ధతిలో ఔషధ ప్రమాణాలను నిర్ణయించే పక్రియను ప్రభావితం చేశారనే ఆరోపణలపై ఆ కంపెనీ డ్రగ్ కంట్రోలర్ రాజారామ్ శర్మను వైద్య ఆరోగ్య శాఖ సస్పెండ్ చేసింది. ఆరోగ్యశాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ గాయత్రి రాథోడ్ తెలిపారు.

# తప్పుడు ఆరోపణలు చేయడం సరికాదు

## బీఆర్ఎస్ యువ నాయకుడు ఇస్లావత్ అభిషేక్ నాయక్.

## కొండమల్లేపల్లిలో విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న బీఆర్ఎస్ పార్టీ యువనాయకుడు ఇస్లావత్ అభిషేక్ నాయక్

**కొండమల్లేపల్లి, అక్టోబర్ 04(ప్రజాజ్యోతి)**

మండల పరిధిలో బీఆర్ఎస్ పార్టీకి, తనపై పెరుగుతున్న ప్రజా ఆదరణను చూసి ఓర్వలేక కొందరు ఇతర పార్టీ నాయకులు కొన్ని మీడియా వర్గాల్లో, సోషల్ మీడియో తనపై, బీఆర్ఎస్ పార్టీపై తప్పుడు ఆరోపణలు చేయడం సరకాదని టిఆర్ఎస్ పార్టీ యువనాయకుడు ఇస్లావత్ అభిషేక్ నాయక్ అన్నారు. శనివారం మండల కేంద్రంలోని పాలశీతలికణ కేంద్రంలో విలేరుల సమావేశాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతు మండల పరిధిలో బీఆర్ఎస్ పార్టీ కార్యక్రమాల్లో, సమాజీక కార్యక్రమాల్లో పాల్గొనడంతో తనకు ప్రజాఆధరణ పెరుగుతున్న క్రమంలో స్థానిక సంస్థల ఎన్నికల ముందు తన ఇమేజ్ను డ్యామీట్ చేయడానికి కొందరు నాయకులకు తనపై నిరాధరణమైన ఆరోపణలను మీడియో ద్వార చేయించడం సరికాదన్నారు. బాలజీ నాయర్కు తనకు ఎలాంటి సంబంధం లేదని ప్రజలు అధిక వడ్డీకి ఆశపడి బాలజీనాయకక్కు ఇస్తే దానికి నేను కారణ ఎజెంట్ అనడం తప్పు ఆరోపణలు అన్నారు. నేను బాలజీనాయక్ ఎజెంట్ అయితే నిరుపించి నాపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని సూచించారు. కొన్ని మీడియె సంస్థలతో కుమ్మాకై తన ఎదుగులకు అడ్డుకోవాలని చేస్తే ఊరోమని హెచ్చరించారు. తప్పుడు ఆరోపణలు చేస్తు, ప్రజల్లో తన ప్రతిష్ట దెబ్బతీయాలని ప్రయత్నిస్తున్నారని అన్నారు. కేవలం నాపై వ్యక్తిగత దాడి మాత్రమే కాదు, బీఆర్ఎస్ కుటుంబం మొత్తం మీద దాడి అని అన్నారు. తనపై వచ్చిన ఆరోఫణలు నిజం అని నిరుపించాలని అన్నారు. తనపై తప్పుడు చేసిన వారిని ఎవ్వరిని వదిపెట్టమని వారి పేర్లు త్వరలో బహిర్గతం చేస్తామని అన్నారు. ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం సాధించుకున్న తర్వాత కేసీఆర్ హాయాంలో అన్ని రంగాల్లో రాష్ట్రాన్ని కేసీఆర్ ముందుకు తీసుకెళ్లి దేశంలోనే నంబర్ వన్గా తీర్చుదిద్ది బంగారు తెలంగాణగా మార్చురన్నారు. మండలంలోని పార్టీ కార్యకర్తలకు బీఆర్ఎస్ అండగా ఉండడంతో పాటు వారికి ఏ కష్టం రాకుండా చూసుకుంటామని భరోసా ఇచ్చారు. త్వరలో స్థానిన సంస్థ ఎన్నికలు వస్తున్నాయని వాటిలో బీఆర్ఎస్ పార్టీ గెలుపుకు ప్రతి



ఒక్కరు కృషి చేయాలన్నారు. స్థానిక ఎన్నికల్లో గత బీఆర్ఎస్ ప్రభుత్వం చేసిన అభివృద్ధిని ప్రజలకు వివరించడంతో పాటు ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకు, రైతులకు చేసిన మోసాన్ని వివరించాలన్నారు. ఎంపిటీసీ, జడ్పీటీసీ, సర్పంచ్ ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీ మండంలో అత్యధిక స్థానాలు కైవసం చేసుకుని సత్తాచాటే విధంగా ప్రతి ఒక్కరు సైనికుల్లా కృషి చేయాలన్నారు. అనంతరం తనపై తప్పుడు ఆరోఫణుల ప్రచురించిన పత్రిక (ఆంధ్రప్రభ) జిల్లా బ్యూరో, డివిజన్ ఇంచార్జ్, మండల రిపోర్టర్లపై చర్యలు తీసుకోవాలని స్థానిక పోలీస్ స్టేషన్లో సీఐ. నవీన్ కుమార్కు ఫిర్యాదు చేసినట్లు అభిషేక్నాయక్ తెలిపారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు జబ్బు యాదయ్య యాదవ్, రమావత్ దీప్లానాయక్, వద్యా బలరాం నాయక్, పేట రమేష్, రావుల సత్యనారమణ, పెద్దిశెట్టి సత్యం, బోడగిరి, వరికుప్పల పాండు, తొటపల్లి శ్రీను, సురేష్, బీఆర్ఎస్ పార్టీ పాల్గొన్నారు.

# ట్రంప్ చర్యలతో అప్రమత్తంగా ఉండాల్సిందే

## ప్రత్యమ్నాయ రంగాలపై దృష్టి సారించాలి

## చైనాకు విమాన సర్వీసుల ప్రారంభం శుభసూచకం

**న్యూఢిల్లీ,**

అమెరికా అధ్యక్షుడు ట్రంప్ పుణ్యమా అని అనేక అనూహ్య ఘటనలు జరుగుతున్నాయి. ముఖ్యంగా భారత్ అనేక పాఠాలు నేర్చుకోవాల్సి ఉంది. ట్రంప్ ఏ రోజు ఎలాంటి ఆంక్షలు తెస్తారో తెలియకుండా ఉంది. మేకిన్ ఇండియా అంటున్న భారత్ ప్రధాని అందుకు తగ్గట్లుగా కార్యాచరణకు దిగాలి. స్వయం సమృద్ధి సాధించేలా ప్రయత్నాలు ప్రారంభించాలి. ముఖ్యంగా యువత ఊనైపుణ్యాలకు పదను పెట్టాలి. ఇకపోతే దాదాపు ఐదేళ్ల తర్వాత అక్టోబర్ 26 నుండి భారత్– చైనాల మధ్య విమాన రాకపోకల పున:ప్రారంభానికి కేంద్రం గ్రీన్ సిగల్ ఇచ్చింది. ఈ విషయాన్ని తాజాగా ఓ సీనియర్ ప్రభుత్వాధికారి వెల్లడించారు. శీతాకాలం ప్రారంభమయ్యే కాలంలో భారత్– చైనాల మధ్య నేరుగా విమాన రాకపోకల్ని అక్టోబర్ 26 నుండి పున:ప్రారంభించడానికి అంగీకరించినట్లు భారత విదేశాంగ మంత్రిత్వశాఖ ప్రకటించింది. మరోవైపు అక్టోబర్ 26 నుండి కోల్‌కతా– గ్వాంగ్‌జౌ రోజువారీ సేవలను ప్రారంభించనున్నట్లు ఇండిగో విమానయాన సంస్థ తెలిపింది. ఇరు దేశాల మధ్య నియంత్రణ ఆమోదాలు అమల్లోకి వచ్చిన తర్వాత న్యూఢిల్లీ నుండి చైనాకు రోజువారీ విమాన సేవలను అందుబాటులోకి తేనున్నట్లు ఇండిగో తెలిపింది. చైనా సదరన్ ఎయిర్‌లైన్స్, సిచువాన్ ఎయిర్‌లైన్స్‌లు కార్గో విమానాలకు అనుమతి కోరాయి. భారతీయ విమానయాన సంస్థలు ఇరు దేశాల మధ్య సేవల్ని కొనసాగించడానికి ఒప్పందానికి కట్టుబడి ఉన్నాయి. ప్రస్తుత ద్వైపాక్షిక ఒప్పందం ప్రకారం ఆరు గమ్యస్థానాలకు చేరుకోవడానికి వీలుకల్పిస్తుంది.